ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగ

జాతీయవార్తలు

తేదీ.25.04.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాకిస్తాన్ జాతీయులు తక్షణం తమ దేశానికి తిరిగి వెళ్లేలాగా చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆదేశించారు.
2. అసాధారణమైన మానవ సమస్యలకు బహుళ పరిష్కారాలను చూపిస్తూ సాంకేతిక ఆవిష్కరణలను వేగవంతం చేయడంలో క్వాంటం కంప్యూటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని కేంద్రమంత్రి జ్యోతిరాధిత్య సింధియా అన్నారు.
3. భారతదేశం ప్రపంచ డిమాండ్ కు అవసరమైన ఉక్కును అందించే స్థాయిలో ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు.
4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఎల్లుండి ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

------------------------

**HM PAK NATIONAL**

పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి నేపథ్యంలో పాకిస్తాన్ దేశస్థుల వీసాలను రద్దుచేసిన అంశంలో తమ రాష్ట్రాలలో ఉన్న పాకిస్తాన్ దేశస్థులను గుర్తించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరారు. పాకిస్తాన్ దేశస్తులు వెంటనే తమ దేశాలకు తిరిగి వెళ్లేలా సత్వర చర్యలు చేపట్టాలని ఆయన ముఖ్యమంత్రులను కోరారు. 1960 సింధు నది జలాల ఒప్పందంపై న్యూఢిల్లీలో తన నివాసంలో ఉన్నతస్థాయి సమావేశానికి అమిత్ షా

అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్, విదేశాంగ మంత్రి జైశంకర్, సీనియర్ ప్రభుత్వాధికారులు హాజరయ్యారు. కాగా పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే.

**NSD**

---------------------

**SCINDIA QUANTUM CONCLAVE**

అసాధారణమైన మానవ సమస్యలకు బహుళ పరిష్కారాలను చూపిస్తూ సాంకేతిక ఆవిష్కరణలను వేగవంతం చేయడంలో క్వాంటం కంప్యూటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని కేంద్రమంత్రి జ్యోతిరాధిత్య సింధియా అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు మూడవ అంతర్జాతీయ క్వాంటం కమ్యూనికేషన్ కాంక్లేవ్ ను మంత్రి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ క్వాంటం మిషన్ కు ఈ మూడవ సంచిక కొత్త ప్రేరణనిస్తుందని అన్నారు. కంప్యూటర్ సమాచారం, జాతీయ భద్రతలను పునర్నిర్వచించడం కోసం క్వాంటం సాంకేతికత సిద్ధమైందని సింధియా అన్నారు. ప్రస్తుత క్వాంటం కంప్యూటర్స్ సాంకేతిక వల్ల సెకండ్ల వ్యవధిలో పరిష్కారాలను సాధించగలమని అన్నారు.

**-------- బైట్ జ్యోతిరాధిత్య సింధియా -----------**

**NSD**

---------------------

**MUMBAI-GOYAL**

భారతదేశం ప్రపంచ డిమాండ్ కు అవసరమైన స్టీల్ అందించే స్థాయిలో ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ముంబైలో 6వ ఇండియా స్టీల్ అంతర్జాతీయ ప్రదర్శన సదస్సు సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తక్కువ ధరల నుండి ప్రభుత్వం దేశీయ స్టీల్ పరిశ్రమలను రక్షించిందని అన్నారు. భారత స్టీల్ పరిశ్రమ అత్యంత సమర్థవంతమైన నాణ్యత కలిగిన స్టీల్ ను ఉత్పత్తి చేస్తుందని పియూష్ గోయల్ తెలిపారు.

భారతదేశం అత్యధిక నాణ్యత కలిగిన స్టీల్ ఎగుమతుల కోసం 10 నుంచి 12 దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి చర్చలు జరుపుతోందని మంత్రి వెల్లడించారు.

**NSD**

----------------------

## J&K-RAHUL GANDHI VISIT SRINAGAR

పహల్గాం ఉగ్రవాద దాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ కు వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాలకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. అంతకుముందు రాహుల్ గాంధీ జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లాను కలిశారు. తీవ్రవాదాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని వారికి హామి ఇచ్చారు. ప్రతి భారతీయుడు కలిసి కృతనిశ్చయంతో ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**----------- రాహుల్ గాంధీ -----------**

ఇదిలా ఉండగా శ్రీనగర్ నుంచి రెండు ప్రత్యేక విమానాల్లో పర్యాటకులను సురక్షింతగా తిరిగి తీసుకువచ్చామని పౌర విమానాయాన మంత్రిత్వ శాఖ తెలియజేసిది. ఇంతవరకు 500 మంది పర్యాటకులు సురక్షింతంగా తిరిగి వచ్చారు.

**NSD**

----------------------

## SC-RAHUL

స్వాతంత్ర్య సమరయోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్ పై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన అవమానకర వ్యాఖ్యల పై సుప్రీంకోర్టు మందలించింది. ఇటువంటి బాధ్యతరహితమైన వ్యాఖ్యలను చేయడం మానుకోవాలని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం రాహుల్ గాంధీని కోరింది. నవంబర్ 2022లో భారత్

జోడో యాత్ర సందర్భంగా మహారాష్ట్రలోని అకోలాలో జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ సావర్కర్ ను అవమానిస్తూ వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ లో ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే ఆయనపై సుమోటో చర్యలు తీసుకుంటామని జస్టిస్ దత్తా ధర్మాసనం హెచ్చరించింది.

**NSD**

---------------------

## BREAK

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------

## KASTURI RANGAN

ఇస్రో మాజీ చైర్మన్, జాతీయ విద్యా విధానం ముసాయిదా రూపకర్త డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ ఈరోజు ఉదయం బెంగళూరులోని తన నివాసంలో కన్నుమూశారు. ఆయన వయసు 84 సంవత్సరాలు. ఇస్రో చైర్మన్ గా ఆయన పిఎస్ఎల్వి అభివృద్ధిలో ముఖ్య పాత్ర వహించారు. భారత అంతరిక్ష కార్యక్రమానికి 9 సంవత్సరాలు ఆయన నాయకత్వం వహించారు. డాక్టర్ కస్తూరి రంగన్ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ కి ఛాన్స్ లర్ గాను, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ చైర్మన్ గాను, బెంగళూరులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్ కి డైరెక్టర్ గాను విధులు నిర్వహించారు. 2003 నుంచి 2009 వరకు రాజ్యసభ సభ్యుడిగా కూడా పనిచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డాక్టర్ కే కస్తూరి రంగన్ మరణం పట్ల సంతాపం తెలిపారు. ఆయన దార్శనికతను, దేశానికి చేసిన నిస్వార్థ సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని మోదీ సామాజిక మాధ్యమం పోస్ట్ ద్వారా తెలియజేశారు. జాతీయ విద్యావిధాన ముసాయిదా రూపకల్పనలో ఆయన ఎంతో శ్రమించారని అన్నారు. ఎంతో మంది

యువ శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు మార్గదర్శిగా ఉన్నారని, భారత అంతరిక్ష కార్యక్రమంలో ఎన్నో ఉపగ్రహ ప్రయోగాలు చేపట్టారని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

---------------------

**PREZ-KASTURIRANGAN**

డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర సంతాపం తెలిపారు. దేశ అంతరిక్ష ప్రయోగాలలో కస్తూరి రంగన్ కీలక పాత్ర పోషించారని సామాజిక మాధ్యమ పోస్టులో రాష్ట్రపతి ప్రకటించారు.

దేశం గర్వించదగ్గ అంతరిక్ష శాస్త్రవేత్తలలో ఒకరైన మాజీ ఇస్రో చైర్మన్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ మరణం పట్ల ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ సంతాపం తెలియజేశారు.

**NSD**

**---------------------**

**EVE PREZ VATICAN VISIT**

పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇటలీ రాజధాని రోమ్ చేరుకున్నారు. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు జరిగే వాటికన్ సిటీలో రాష్ట్రపతి రెండు రోజులు ఉంటారని, బెసిలికా ఆఫ్ సెయింట్ పీటర్ లో ఉన్న పోప్ భౌతికకాయానికి రాష్ట్రపతి శ్రద్ధాంజలి ఘటిస్తారని తెలుస్తోంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, మైనారిటీ వ్యవహారాల సహాయ మంత్రి జార్జ్ కురియన్ రాష్ట్రపతి వెంట ఉన్నారు. ఈ నెల 21వ తేదీన మరణించిన పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు అనేక మంది ప్రపంచ నాయకులు హాజరవుతున్నారు.

**NSD**

**---------------------**

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఎల్లుండి ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో

ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 121వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

---------------------

**NMCG - ACTION PLAN 2025**

నదుల ఒడ్డున ఉండే నగరాలకు సంబంధించిన నగర నదుల కలయిక రివర్ సిటీస్ అలయన్స్ కింద నమామి గంగే ప్రాజెక్ట్ లో భాగంగా వార్షిక ప్రణాళికను ప్రభుత్వం ఖరారు చేసింది. ఏడాది మొత్తంలో అమలు చేయవలసిన చర్యలకు సంబంధించి ఈ ప్రణాళికను రూపొందించినట్లు జలశక్తి మంత్రత్వ శాఖ తెలియజేసింది. మనదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో పట్టణ ప్రణాళికలను నది ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని సమీకృతంగా చేపట్టేందుకు ఈ ప్రణాళిక తోడ్పడుతుందని ఇందులో భాగంగా సామర్థ్యాల పెంపు సాంకేతిక పరికరాల అభివృద్ధి నిపుణుల ద్వారా మార్గదర్శకత్వం మొదలైనవి చేపడతారని మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

---------------------

**MALARIA DAY**

ఈరోజు ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం మలేరియా గురించి ఆ వ్యాధి అదుపు నివారణ నిర్మూలన గురించి అవగాహన పెంచేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దినోత్సవాన్ని జరుగుతుంది ఈ ఏడాది మలేరియా అంతం మనతోనే తిరిగి పెట్టుబడులు కొత్త పరిష్కారాలు కొత్త స్ఫూర్తి అనే ఇతివృత్తంతో మలేరియా దినోత్సవం జరుపుకుంటున్నారు భౌగోళిక స్థాయిలో విధానం నుంచి సమాజంలో తృణమూల స్థాయిలో కార్యాచరణ వరకు మలేరియా నిర్మూలన

కోసం అన్ని స్థాయి కృషి జరగాలన్నది ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చిన నినాదం.

**DESK**

-----------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**--------------------**

**GAURAV EP-I**
**25.04.2025**
**PREZ-KASTURIRANGAN**

President Droupadi Murmu has expressed grief over the passing away of Dr. Krishnaswamy Kasturirangan, an eminent figure in India's scientific and educational journey. In a social media post, President Murmu said that as head of ISRO, Dr. Kasturirangan played a stellar role in the evolution of country's space programme. She said that with his passion for knowledge he also contributed greatly in diverse fields. The president highlighted that Dr. Kasturirangan helped draft the National Education Policy, which is already making a profound impact on the shaping of the next generation.

**AKSHIT/1700 HRS**

**GAURAV:MEENU EP-I**
**25.04.2025**
**J&K-RAHUL GANDHI VISIT SRINAGAR**

Leader of Opposition and Senior Congress Leader, Rahul Gandhi, today reiterated the party's support to the steps announced by the Union Government against Pakistan, in the aftermath of Pahalgam terror attack in Anantnag district which claimed 26 lives on April 22.

Earlier, Mr Gandhi met Lieutenant Governor of Jammu and Kashmir Manoj Sinha and Chief Minister Omar Abdullah, and assured every possible support to the government in dismantling the terror infrastructure. He also

met the persons injured in the Pahalgam attack and enquired about their condition. <><><>

**TARIQ RATHER,**

**Srinagar, mail, 1643 hrs**

**GAURAV:MEENU EP-I**
**25.04.2025**
**MUMBAI-GOYAL**

Union Minister of Commerce and Industry Piyush Goyal emphasized that India is well-positioned to contribute significantly to global steel demand. Speaking at INDIA STEEL – 6th International Exhibition and Conference in Mumbai, Minister Goyal stated that the government has successfully protected the domestic steel industry from unfair dumping and irrationally low pricing. He highlighted that India's steel industry is highly efficient, cost-effective, and known for producing high-quality steel. Urging industry leaders to partner with the government, Goyal called on Indian steel manufacturers and international experts to create a compelling framework to promote the use of precast and prefabricated steel structures in the real estate sector. According to him, this can reduce construction time, lower interest costs, minimize pollution, and cut down on transportation needs. He also noted that India is negotiating at least 10 to 12 Free Trade Agreements (FTAs) with countries and blocs such as the European Union to secure greater market access for India's cost-effective and high-quality steel exports.
<>**<>ANKITA APTE/ SHAILAJA TIWALE/ MUMBAI/MAIL/1802 HRS.**

**GAURAV EP-I 25.04.2025**
**REV AMIT SHAH - INDUS**

Union Home Minister Amit Shah today chaired is highlevel meeting regarding the Indus Water Treaty of 1960 with Pakistan at his residence in New Delhi. India has suspended the Indus Waters Treaty in the wake of Pahalgam terror attack. External Affairs Minister Dr S Jaishankar, Union Jal

Shakti Minister C R Patil and senior government officials attended the meeting.

**<><>DIPENDRA/1757 HRS**

**PARAS EP-I 25.04.2025**

**SC-RAHUL**

The Supreme Court today reprimanded Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi over his alleged derogatory remarks on freedom fighter Vinayak Damodar Savarkar. A bench of Justices Dipankar Datta and Manmohan asked Rahul Gandhi to refrain from making irresponsible statements. In November 2022, Mr. Gandhi, during his Bharat Jodo Yatra, made defamatory comments on Savarkar at a rally in Maharashtra's Akola. The Justice Datta-led Bench cautioned that if the Congress leader made any such comments in the future, it would initiate suo motu action against him. <><><>

**PARAS/IANS/1737 HRS**

**GAURAV EP-I 25.04.2025**

**NMCG - ACTION PLAN 2025**

The National Mission for Clean Ganga (NMCG) has approved the annual master plan under the River Cities Alliance (RCA) to chart a roadmap of initiatives to be undertaken across the year. As per the Jal Shakti Ministry, the plan focuses on integrating river-sensitive urban planning within India's growing cities. It encompasses a series of capacity-building programs, knowledge exchange platforms, development of technical tools, expert guidance, and thematic case studies. The Ministry highlighted that the promotion of river considerations within city master plans through the organisation of River-Sensitive Master Planning training programs across states will also be in focus this year. To support the formulation of Urban River Management Plans, the NMCG will conduct training sessions, including onboarding programs specifically for RCA cities in Tamil Nadu, with further sessions planned for additional states.

**<><>ADARSH/1705 HRS**

**GAURAV EP-I 25-04-2025**
**VICE PREZ KASTURIRANGAN**

Vice President Jagdeep Dhankhar has expressed sadness at the demise of renowned space scientist and former Chairman of ISRO, Dr Krishnaswamy Kasturirangan. In a social media post. Mr. Dhankhar said that Dr. Kasturirangan was instrumental in propelling India's space programme to global prominence, laying the groundwork for many of its landmark achievements. He said that he also made invaluable contributions to shaping India's education policy and fostering a scientific temper in society. Vice President highlighted that the conferment of Padma Shri, Padma Bhushan and Padma Vibhushan upon Dr. Kasturirangan reflects his outstanding leadership and commitment to nation-building. Mr. Dhankhar shared condolences to his family, colleagues and admirers in this hour of grief.

**AKSHIT/1710 HRS**

**GAURAV EP-I**
**25.04.2025**
**EVE PREZ VATICAN VISIT**

President Droupadi Murmu has arrived in Rome, Italy to attend the State Funeral of Pope Francis in Vatican City. President Murmu is on a two-day visit to the Vatican City. She is accompanied by Parliamentary Affairs Minister Kiren Rijiju, Minister of State for Minority Affairs George Kurian and Deputy Speaker of Goa Legislative Assembly Joshua De Souza. External Affairs Ministry said in a statement that President will pay homage to Pope Francis by laying a wreath at Basilica of Saint Peter. President Murmu will attend the funeral Mass tomorrow, which will be attended by dignitaries from around the world. Pope Francis passed away on 21st of this month.

**SUPARNA/ADARSH/1848 HRS**

**VISHNU:HC DP-I**
**25.04.2025**

**FORMER  ISRO CHAIRMAN PASSED AWAY**

Former ISRO Chairman and a key architect of India's National Education Policy, Dr. K. Kasturirangan, passed away this morning at his residence in Bengaluru. He was 84. As Chairman of ISRO, Dr. Kasturirangan played a pivotal role in the development of the Polar Satellite Launch Vehicle (PSLV), which went on to become India's most reliable satellite launcher. He led the Indian Space Programme for over nine years, before stepping down on August 27, 2003.

Dr. Kasturirangan also served as Chancellor of Jawaharlal Nehru University and Chairman of the Karnataka Knowledge Commission and was Director of the National Institute of Advanced Studies in Bengaluru, where he supported research and learning. He was also a Rajya Sabha member from 2003 to 2009.

Arrangements are being made for the public to pay their last respects to the renowned scientist in Bengaluru on Sunday, from 10:00 AM to 12:00 noon.

**<><><> Sudhindra, Bengaluru, MAIL, 1353 HRS**

**VISHNU DP-I**

**25.04.2025**

**HM- PAK NATIONALS**

A day after India revoked visas issued to Pakistani nationals in the wake of Pahalgam terror attack, Union Home Minister Amit Shah today spoke to all Chief Ministers asking them to identify all Pakistan nationals in their states. Sources said Mr. Shah asked the Chief Ministers to  take steps to ensure their prompt return to Pakistan. The Home Minister will also hold a meeting regarding the Indus Water Treaty in New Delhi this evening. Union Jal Shakti Minister C R Patil and  senior government officials, will attend it.  India  has  suspended the Indus Waters Treaty in the wake of the terror attack.

**<><><><>DIWAKER/DIPENDRA/1356**